Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL:2024/86143

Associate Editor : K L Krishnam Raju | Volume : 6 | issue: 279 | Price : 3/- | Pages : 4 | Thirupati - Chittoor

అసోషియేట్ ఎడిటర్ : కే ఎల్ కృష్ణం రాజు | సంపుటి : 6 | సంచిక :279 | గురువారం 9 అక్టోబర్ 2025 | వెల : 3 | పేజీలు : 4

WANTED
స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి సెల్ : 9440815774

## 10 నుంచి పోరుబాటకు జగన్

- ఇప్పటి వరకు మీడియా ముందు విమర్శలు, సభలో ప్రశ్నించడం, మెడికల్ కాలేజీలు సందర్శించడానికి పరిమితమైన వైసీపీ ఇప్పుడు ఆందోళన బాట పడుతోంది.
- ప్రజలకు మేలు చేసే కాలేజీలను ప్రైవేటుపరం చేస్తోందని ఆరోపిస్తున్న జగన్ పార్టీ
- ఈ నెల పది నుంచి నిరసన కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించింది



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, విజయవాడ**

ఆంధ్రప్రదేశ్‌లో మెడికల్ కాలేజీలను పీపీపీ మోడల్‌లో తీర్చిదిద్దాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీన్ని వైసీపీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఇప్పటి వరకు మీడియా ముందు విమర్శలు, సభలో ప్రశ్నించడం, మెడికల్ కాలేజీలు సందర్శించడానికి పరిమితమైన వైసీపీ ఇప్పుడు ఆందోళన బాట పడుతోంది. ప్రజలకు మేలు చేసే కాలేజీలను ప్రైవేటుపరం చేస్తోందని ఆరోపిస్తున్న జగన్ పార్టీ ఈ నెల పది నుంచి నిరసన కార్యక్రమాలు చేపట్టాలని




## ఎన్డీఏకు అనుకూలంగా పరిస్థితులు

- ఈ ఎన్నికలు రాష్ట్ర రాజకీయాల్లో కీలక మలుపు తీసుకొచ్చే అవకాశం
- ముఖ్యంగా ముఖ్యమంత్రి నీతీష్ కుమార్ పాలసీలు, కుల ఓటు బ్యాంకులు, తటస్థ ఓటర్ల ప్రవృత్తి ఈ ఎన్నికల్లో నిర్ణయాత్మక పాత్ర పోషిస్తాయి.
- గత సర్వేల్లో మహాఘట్‌బంధన్‌కు విజయావకాశం ఉన్నట్లు ఒపీనియన్ పోల్స్ వచ్చినా.. ఇటీవలి మార్పులు ఎన్డీఏకు అనుకూలంగా మారుతున్నాయి.

## ‘అమెరికా’ ఒత్తిళ్లకు తలొగ్గామని మీరే అన్నారు కదా?




- ‘26/11 అనేది దేశంపై జరిగిన అత్యంత జుగుప్సాకరమైన ఉగ్రదాడి
- ఈ దాడి ప్రతీ ఒక్కరికీ తెలుసు. అయినా ఆ దాడికి పాల్పడిన వారిపై ప్రతీకారం తీర్చుకోలేదు
- ఆ సమయంలో హోంమంత్రిగా ఉన్న ఓ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఈ విషయాన్ని చెప్పారు.
- మన దేశానికి మరొక దేశం యుద్ధం వద్దని హితబోధ చేయడంతో పాక్‌తో యుద్ధానికి బలగాల్ని పంపలేదంట

### రూ.87,520 కోట్లతో విశాఖలో

## రైడెన్ ఇన్ఫోటెక్ డేటా సెంటర్

- రూ. 1,14,824 కోట్ల పెట్టుబడులకు 11వ ఎస్ఐపీబీ ఆమోదం
- 26 ప్రాజెక్టుల ద్వారా 67,218 మందికి ఉద్యోగ అవకాశాలు
- సీఎం చంద్రబాబు అధ్యక్షతన ప్రాజెక్టులకు ఆమోదం తెలిపిన పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అనంతపురం**

పెట్టుబడుల ఆకర్షణలో ఆంధ్రప్రదేశ్ సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది. దేశ చరిత్రలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడిని ఆకర్షించింది. అమెరికా వెలుపల అతిపెద్ద డేటా సెంటర్‌ను గూగుల్ అనుబంధ సంస్థ రైడెన్ ఇన్ఫోటెక్ ఇండియా లిమిటెడ్ విశాఖలో ఏర్పాటు చేయనుంది. రూ. 87,520 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేయనున్న ఈ డేటా సెంటర్ ప్రాజెక్టుకు ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సమావేశమైన 11వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు ఆమోదాన్ని తెలియచేసింది. విశాఖలోని తర్లువాడ, అడవివరం, అచ్యుతాపురం - మిగతా3లో



## కోనసీమ జిల్లాలో భారీ అగ్నిప్రమాదం

- ఆరుగురి సజీవ దహనం
- రాయవరంలోని గణపతి గ్రాండ్ బాణసంచా తయారీ కేంద్రంలో పేలుడు
- మంటల్లో చిక్కుకుని ఆరుగురు సజీవ దహనమయ్యారు
- మృతుల్లో నలుగురు మహిళలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు
- బాణసంచా పరిశ్రమ యజమాని సత్తిబాబు కూడా ఉన్నట్లు సమాచారం

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్,రాయవరం**

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. రాయవరంలోని గణపతి గ్రాండ్ బాణసంచా తయారీ కేంద్రంలో పేలుడు సంభవించింది. దీంతో పెద్ద ఎత్తున మంటలు ఎగసిపడ్డాయి. మంటల్లో చిక్కుకుని ఆరుగురు సజీవ దహనమయ్యారు. మృతుల్లో నలుగురు మహిళలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. బాణసంచా పరిశ్రమ యజమాని సత్తిబాబు కూడా ఉన్నట్లు సమాచారం. మరికొందరికి గాయాలయ్యాయి. - మిగతా3లో



### పోటీ చేసే అభ్యర్థులకు

## ఈసీ గైడ్ లైన్స్



- రెండు దశల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు
- 3 దశల్లో సర్పంచ్, వార్డు ఎన్నికలు
- త్వరలో ఎన్నికలు జరగనున్నందున అభ్యర్థుల అర్హతలు, నామినేషన్, డిపాజిట్ నగదు, వ్యయం పరిమితులపై తెలంగాణ ఎన్నికల సంఘం మార్గదర్శకాలు జారీ
- స్థానిక సంస్థల ఎన్నికల్లో రేషన్ డీలర్లు పోటీ చేయడానికి అవకాశం
- అయితే నామినేషన్ల పరిశీలన తేదీ నాటికి 21 ఏళ్లు నిండిన వారిని అర్హులుగా పరిగణిస్తారు

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, హైదరాబాద్**

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ ఊపందుకుంది. మొత్తం 5 దశల్లో స్థానిక ఎన్నికలు జరగనున్నాయి. రెండు దశల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు, 3 దశల్లో సర్పంచ్, వార్డు ఎన్నికలకు ఇటీవల రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి రాణి కుముదిని షెడ్యూల్ విడుదల చేశారు. అక్టోబర్ 9న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. త్వరలో ఎన్నికలు జరగనున్నందున అభ్యర్థుల అర్హతలు, నామినేషన్, డిపాజిట్ నగదు, వ్యయం పరిమితులపై తెలంగాణ ఎన్నికల సంఘం మార్గదర్శకాలు జారీ చేసింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో రేషన్ డీలర్లు పోటీ చేయడానికి అవకాశం ఉంది. అయితే నామినేషన్ల పరిశీలన తేదీ నాటికి 21 ఏళ్లు నిండిన వారిని అర్హులుగా పరిగణిస్తారు. గ్రామ సేవకులు, అంగన్వాడీ కార్యకర్తలతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఎయిడెడ్ సంస్థలు, స్థానిక సంస్థల్లో పనిచేసే ఉద్యోగులు సైతం పోటీ చేయవచ్చు. పోటీ చేసే గ్రామం, స్థానిక నియోజకవర్గంలో అభ్యర్థి ఓటు హక్కు కలిగి ఉండాలి. మతసంబంధమైన సంస్థల చైర్మన్లతో పాటు సభ్యులకు స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం లేదు. సింగరేణి, ఆర్టీసీలో మేనేజింగ్ ఏజెంట్, మేనేజర్ లేదా సెక్రటరీ హోదాలో పనిచేసే వారు మినహా ఇతర ఉద్యోగులు పోటీకి అర్హులు. క్రిమినల్ కోర్టులో కొన్ని నేరాలకు శిక్ష పడిన వారు, శిక్ష విధించిన తేదీ నుంచి 5 సంవత్సరాల వరకు ఎన్నికకు అనర్హులవుతారు. పౌర హక్కుల పరిరక్షణ చట్టం-1955 పరిధిలోకి వచ్చే కేసుల్లో శిక్ష పడినవారు పోటీ చేసేందుకు అనర్హులు. పంచాయతీ, మండల, జిల్లా పరిషత్‌లలో.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో ఏదైనా పనికి కాంట్రాక్టు చేసుకున్నా లేదా నిర్వహణకు ఒప్పందం చేసుకున్నా (కాంట్రాక్టర్లు) స్థానిక ఎన్నికల్లో అనర్హులు అవుతారు. స్థానిక సంస్థల - మిగతా3లో

# పెండింగ్ బిల్లులు చెల్లించండి



**పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్ 08:**
అన్నమయ్యజిల్లా పీలేరు పంచాయతీ కార్మికులకు ఆర్ఓ ప్లాంట్ వాటర్ మెన్‌లకు చెల్లించవలసిన పెండింగ్ జీతాలను చెల్లించాలని డిఎల్‌పిఓ నాగరాజ, ఈవో బ్రహ్మానందరెడ్డిని సర్పంచ్ హబీబ్ భాషా కోరారు, ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తు కోసం పోలీసుల అవగాహన సదస్సు

### క్రమశిక్షణతో ముందుకు సాగండి - ఏఎస్ఐ శారద

**రేణిగుంట, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అక్టోబర్ 08 :**





తిరుపతి జిల్లా ఎస్పి ఎల్.సుబ్బరాయుడు ఆదేశాల మేరకు, జిల్లా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో విద్యార్థుల్లో అవగాహన పెంపునకు విస్తృత కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం గాజులమండ్యం గణేష్ విద్యాలయంలో ప్రత్యేక అవగాహన సదస్సు జరిగింది.సదస్సులో పాల్గొన్న అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ కే.శారద విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణతో ముందుకు సాగితేనే ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవచ్చు. బాధ్యతాయుత పౌరులుగా ఎదిగి సమాజానికి సేవ చేయండి. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేలా కృషి చేయండి. దేశ భవిష్యత్తు విద్యార్థులపై ఆధార పడి ఉంటుంది" అని స్ఫూర్తిదాయక సందేశం ఇచ్చారు.ఈ సందర్భంగా విద్యార్థులకు శక్తి యాప్ వినియోగం,పోక్సో చట్టం, బాల్య వివాహాల నివారణ,పిల్లల భద్రత, ఈవ్ టీజింగ్, వేధింపులు,రహదారి భద్రత, సోషల్ మీడియా జాగ్రత్తలు,సైబర్ నేరాల నివారణ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అదే విధంగా టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ నెంబర్లు డయల్ 112,181, 1098, 1930 వినియోగంపై విద్యార్థులకు వివరించారు. ఈ సదస్సులో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనగా, వారి భవిష్యత్తు కోసం పోలీస్‌శాఖ అందిస్తున్న సేవలకు ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శారద, హెడ్ కానిస్టేబుల్ సుబ్రహ్మణ్యం, పోలీసులు పాల్గొన్నారు.

### కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అందించాలి



**కల్లూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్ 08:**
కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన అందించాలని ఎంఈఓ సిద్ధరామయ్య అన్నారు.పులిచెర్ల మండలం కల్లూరు కోటపల్లి ప్రాథమిక పాఠశాలను బుధవారం ఎంఈఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు.విద్యార్థుల నమోదు హాజరు మధ్యాహ్న భోజన పథకం మెనూ పాఠ్యాంశాల బోధన పాఠశాల పరిశుభ్రత తదితర వాటిని పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకం మెనూ తప్పక పాటించాలని అన్నారు. ఎంఈఓ సిద్ధరామయ్య, హెచ్ఎం యువరాణికి సూచించారు. ఎంఈఓ వెంట సి .ఆర్. పి మునీర్ అహ్మద్ ఉన్నారు.

## విద్యార్థులకు మెరుగైన విద్య అందించడానికి

### జీవిత బీమా సంస్థ అండగా ఉంటుంది



**కల్లూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్ 08:**
విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించడానికి జీవితబీమా సంస్థ (ఎల్ఐసి) ఎల్లప్పుడూ అండగా ఉంటుం దని పీలేరు ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ రాధాకృష్ణ అన్నారు. పులిచెర్ల మండలం దేవళం పేట పంచాయతీ గండే వారి పల్లెలో సునీత ఎడ్యుకేషనల్ అకాడమీ విద్యార్థులకు ఎల్ఐసి తరఫున విద్యా సామాగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యూనియన్ కార్యదర్శి రఘు రామ్, ఏరియా డెవలప్మెంట్ ఆఫీసర్ గోపాల్ మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి చదువుకోవాలని విద్యతో ఆశించిన ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో సునీత ఎడ్యుకేషన్ అకాడమీ చైర్మన్ సునీత, కరస్పాండెంట్. హెచ్ఎం రవీంద్రనాథ్, ఎల్ఐసి స్టాప్ నాగేశ్వరరావు, బాల మణికంఠ రెడ్డి, అమృత రాజు, సోమశేఖర్, ఎల్ఐసి సిబ్బంది. చంద్రయ్య..దామోదర, ఎల్ఐసి ఏజెంట్లు రవిచంద్రబాబు, అలియాస్ పెద్దబాబు, సురేంద్రబాబు, ప్రసాద్ రెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.ద

## రేణిగుంట జడ్పీ బాలికల హై స్కూల్‌లో ప్రత్యేక ఆధార్ క్యాంప్

**రేణిగుంట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్ 08 :**




పోస్టల్ వారోత్సవాల భాగంగా రేణిగుంట మండల ప్రజలకు ఉపయోగపడే విధంగా ప్రత్యేక ఆధార్ సెంటర్‌ను రేణిగుంట జడ్పీ బాలికలహై స్కూల్‌లో ఏర్పాటు చేశారు. ఈ ప్రత్యేక ఆధార్ క్యాంప్ బుధవారం మరియు గురువారం రెండు రోజులు కొనసాగుతుంది. బుధవారం నాడు అనేక మంది ప్రజలు ఈ సదుపాయాన్ని వినియోగించుకున్నారు. గురువారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఈ క్యాంప్ అందుబాటులో ఉంటుందని, రేణిగుంట ప్రాంత ప్రజలు తప్పక ఈ అవకాశాన్ని వినియోగిం చుకోవాలని పోస్టల్ శాఖ సిబ్బంది కోరారు.

# కుప్పం ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత రక్తపరీక్షా శిబిరం ప్రారంభం





**కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,అక్టోబర్ 8:**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో, భవ్య హెల్త్ సర్వీసెస్ ఆధ్వర్యంలో యూనివర్సల్ హెల్త్ స్క్రీనింగ్ కార్యక్రమం భాగంగా 49 రకాల ఉచిత రక్త పరీక్షల శిబిరం కుప్పం ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమం ద్వారా కుప్పం పట్టణం, పరిసర గ్రామాలకు చెందిన ప్రజలకు పూర్తిస్థాయి ఆరోగ్య సేవలు అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల ఆరోగ్య సంరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరికీ ఉచిత వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు వారు పేర్కొన్నారు. ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ ఉపాధ్యక్షుడు, కుప్పం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పి.ఎస్. మునిరత్నం, పి.కె.ఎం. యూ.డి.ఏ. చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు పాల్గొని, జ్యోతి ప్రజ్వలనతో శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన వారు గ్రామీణ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం పలు వినూత్న కార్యక్రమాలు చేపట్టిందని, అందులో భాగంగా సంజీవిని కార్యక్రమం ద్వారా ఇప్పటికే కుప్పం ప్రభుత్వ ఆసు పత్రిలో వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. భవ్య హెల్త్ సర్వీసెస్ ప్రతినిధులు మాట్లాడుతూ యూనివర్సల్ హెల్త్ స్క్రీనింగ్ కార్యక్రమం ద్వారా మొత్తం 90 వేల మందికి 49 రకాల ఉచిత రక్త పరీక్షలు నిర్వహించనున్నామని తెలిపారు. ప్రతి గ్రామానికి ప్రత్యేక హెల్త్ మొబైల్ వ్యాన్ వెళ్లి ప్రజల గడప వద్ద సేవలను అందించనున్నట్లు వివరించారు. ఈశిబిరం ద్వారా మధుమేహం, రక్త పోటు, కిడ్నీ, కాలేయం, గుండె సంబంధిత వ్యాధులు, రక్త హీనత వంటి అనేక సమస్య లను ప్రారంభ దశలోనే గుర్తించి, సమయానికి చికిత్స అందిం చవచ్చని వైద్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్‌ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం, పికెఎం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు, కడపిడి వికాస్ మర మ్మత్‌లు విచ్చేసిన కార్యక్రమంలో కుప్పం పురపాలక సంఘం అధ్యక్షులు సెల్వరాజు, వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ వేణు, బెస్తకుల రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ తీరుమగల్, పట్టణ టిడిపి అధ్యక్షులు కాణిపాకం వెంకటేష్, కుప్పం మండల టిడిపి అధ్యక్షులు రాజగోపాల్, శాంతిపురం మండల టిడిపి అధ్యక్షులు నందిగాం ఉదయ్ కుమార్, గుడుపల్లి మండల టిడిపి అధ్యక్షులు సుబ్రహ్మణ్యం, కడ అడ్వైసరి కమిటీ సభ్యులు రాజ్ కుమార్, సతీష్, ఏఎంసీ చైర్మన్ జిఎంరాజు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గోపీనాథ్, బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి తులసినాథ్, కుప్పం నియోజకవర్గ జనసేన ఇన్చార్జి నరేష్, 11వ క్లస్టర్ ఇంచార్జి కన్నన్, కౌన్సిలర్లు సోమశేఖర్, సురేష్, టిడిపి కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆనందంతో వెల్లివిరిసిన ఆటో డ్రైవర్ సేవ పథకం

### లబ్ధిదారుల ముఖాల్లో సంతోషం,కష్టకాలంలో ప్రభుత్వం తోడు

### ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన రేణిగుంట ఆటో డ్రైవర్ల యూనియన్లు



**రేణిగుంట, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అక్టోబర్ 08:**
రేణిగుంట పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్ల యూనియన్లు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ప్రభుత్వ 'ఆటో డ్రైవర్ సేవ' పథకంలో భాగంగా ఆటో డ్రైవర్లు ఒక్కొక్కరు ?15,000 చొప్పున 10,185,000 ఆర్థిక సాయం అందుకున్నారు.ఈ సాయం అందినందుకు లబ్ధిదారులు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఆటో డ్రైవర్ల యూనియన్ ప్రతినిధులు మాట్లాడుతూ ప్రభుత్వం మా సమస్యలను గుర్తించి పరిష్కారం చూపింది.ఈ ఆర్థిక సాయం మా కుటుంబాలకు మేలు చేసిందని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, లోకేష్లకు శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు పట్టణ రవాణా వ్యవస్థకు వెన్నెముకలాంటివారని కొనియాడారు. వారి అభ్యున్నతికి ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరి స్తుందన్నారు. వైసీపీ అరాచక పాలనలో ఆటోడ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఇప్పుడు ప్రజాప్రభుత్వం వారి రుణభారం తగ్గించే దిశగా అండగా ఉండేలా పథకం అమలు చేసిందన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాన్ ముందుకు సాగుతున్నారన్నారు. అర్హులైన ఆటో డ్రైవర్లకు ఒకొక్కరికీ రూ.15వేల చొప్పున ఆర్థిక సాయం అందచేస్తున్నట్లు తెలిపారు.వారికి కమ్యూనిటీ భవనం కూడా అతిత్వరలోనే నిర్మిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రేణిగుంట టిడిపి నాయకులు,ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## పెనుమూరులో బిఎల్ఓలకు ఒక రోజు శిక్షణా కార్యక్రమం



**పెనుమూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్: అక్టోబర్ 08:**
పెనుమూరు మండలంలో బిఎల్ఓలకు ఒక రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకట శివ పాల్గొని బిఎల్ఓలకు మార్గదర్శకాలు ఇచ్చారు. ఎన్నికల సంబంధిత పనులను సమయపాలనతో, ఖచ్చితత్వంతో పూర్తి చేయాలని సూచించారు. శిక్షణా కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.

## సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌పై అవగాహన



**చౌడేపల్లి, చిత్తూరు ఏక్స్ ప్రెస్, అక్టోబర్ 08:**
సూపర్ జీఎస్టీసూపర్ సేవింగ్స్‌పై స్థానిక ప్రభుత్వజూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన సూపర్ జీఎస్టీ 2.0 లో ఎలాంటి వస్తువులు ధరలు తగ్గాయి, అన్న అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా సూపర్ జీఎస్టీ సూపర్ సేల్స్‌పై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అందులో గెలుపొందిన వారికి ప్రోత్సాహక బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీడీవో అహమ్మద్,ప్రిన్సిపాల్ జయప్రకాష్, జీఎస్టీవో నోడల్ ఆఫీసర్ కృష్ణమూర్తి, అధ్యాపకులు బాలాజీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## బోయకొండ ఆలయ చైర్మన్ పదవి జనసేనకి ఇవ్వాలి



**చౌడేపల్లి,చిత్తూరు ఏక్స్‌ప్రెస్, అక్టోబర్ 08:**
బోయకొండ ఆలయ చైర్మన్ పదవిని జనసేన నాయకులు సిరివేలు గంగాధర్ (చిన్నా రాయల్) కు ఇవ్వాలని పుంగనూరు నియోజకవర్గ జనసేన నాయకులు రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్‌ను కలిసి విన్నవించారు. పుంగనూరు సింగల్ విండో చైర్మన్ పగడాల రమణ, పుంగనూరు జనసేన ఇన్చార్జ్ సిరివేలు గంగాధర్ (చిన్నా రాయల్), పుంగనూరు జనసేన నాయకులు కోలా సోమశేఖర్‌లు మంత్రి నాదెండ్ల మనోహర్‌ను కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బోయకొండ ఆలయ కమిటీ చైర్మన్ జనసేనకు ఇచ్చేందుకు ప్రతిపాదనలు పంపామని తెలియజేసినట్లు వారు తెలిపారు. అలాగే పుంగనూరు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న అన్ని నామినేటెడ్ పదవుల్లోనూ జనసేన నాయకులకు సముచిత స్థానం కల్పించనున్నట్లు ఆయన తెలిపినట్లు వారు తెలిపారు. త్వరలో తాను పుంగనూరు నియోజకవర్గంలో పర్యటించి జనసేన నాయకులు జనసైనికులు, వీరమహిళలు సమస్యలు తెలుసుకుని తీసుకోవాల్సిన అంశాలపై చర్చించనున్నట్లు ఆయన తెలిపినట్లు జనసేన నాయకులు తెలిపారు. అలాగే ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ గారిని కూడా పుంగనూరు జనసేన నాయకులు కలిసారు. ఈ సందర్భంగా వారు పుంగనూరు నియోజకవర్గంలో ప్రస్తుత రాజకీయాలపై చర్చించారు. పార్టీలో కష్టపడిన ప్రతి వ్యక్తికి తగిన గుర్తింపు ఉంటుందని పదవులు ఆశించకుండా కష్టపడుకుంటూ వెళ్తే పదవులు మనల్ని వెతుక్కుంటూ వస్తాయని డాక్టర్ హరిప్రసాద్ తెలిపినట్లు జనసేన నాయకులు తెలిపారు. అలాగే బోయకొండ ఆలయ చైర్మన్ పదవిని జనసేన పుంగనూరు ఇంచార్జ్ గంగాధర్ (చిన్న రాయల్)కు ఇవ్వాలని తాను కూడా అధిష్టానానికి లేక పంపినట్లు ఆయన తెలిపినట్లు జనసేన నాయకులు తెలిపారు.

## కాణిపాక బోర్డు మెంబెర్‌గా అనసూయమ్మ



**పెనుమూరు, చిత్తూరు ఎక్సప్రెస్, అక్టోబర్ 08:**
కాణిపాక ఆలయ బోర్డు మెంబెర్‌గా పెనుమూరు మండలం కలవగుంటకు చెందిన అనసూ యమ్మను నియమించారు. గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం నుంచి ఎస్సి కోటాలో పార్టీ కి ఈమె చేసిన సేవలను గుర్తించి ఈ పదవి వచ్చిందని ఆమె అన్నారు. తన పదవికి కారణమైన ఎమ్మెల్యేలు థామస్, మురళి మోహన్‌లకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

### బోయకొండలో పర్యాటక స్థలాన్ని

## పరిశీలించిన డిటిసి ఓ నరేంద్ర కుమార్



**చౌడేపల్లి, చిత్తూరు ఏక్స్ ప్రెస్, అక్టోబర్ 08:**
శక్తిక్షేత్రం బోయకొండ సమీపంలో ఇప్పటికే కేటాయించిన పర్యాటక స్థలాన్ని జిల్లా టూరిజం శాఖ డిటిసిఓ నరేంద్ర కుమార్ బుధవారం పరిశీలించారు. బోయకొండకు సమీపంలోని గుట్ట కింద ఇప్పటికే 20 ఎకరాల స్థలాన్ని పర్యాటక శాఖకు అప్పగించారు. ఆ స్థలంలో ఏ ఏ పనులు చేపట్టాలి పర్యాటకులను ఆకర్షించే విధంగా చేపట్టాల్సిన పనులపై ఆయన వచ్చి పరిశీలించారు. శక్తి స్వరూపిని బోయకొండ గంగమ్మ ఆలయానికి తరలివచ్చే యాత్రికులకు ఆహ్లాదాన్ని అందించే విధంగా పలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి, బోయకొండ సుబ్బు, సోము, రెడ్డి, అర్జున్ రాయల్, సుదర్శన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరు ఎక్స్‌ప్రెస్
జాతీయ తెలుగు దినపత్రిక
APTEL/2024/86143



# రూ.87,520 కోట్లతో విశాఖలో రైడెన్ ఇన్ఫోటెక్ డేటా సెంటర్

-మొదటిపేజీ తరువాయి

సమీపంలోని రాంబిల్లి వద్ద మూడు క్యాంపస్‌లలో రైడెన్ ఇన్ఫోటెక్ డేటా సెంటర్లను ఏర్పాటు చేయనుంది. విశాఖకు రానున్న కేబుల్ ల్యాండింగ్ స్టేషన్‌కు అనుసంధానంగా ఈ క్యాంపస్‌లు ఏర్పాటు కానున్నాయి. ఈ ప్రాజెక్టుతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాజెక్టుల ద్వారా రూ.1,14,824 కోట్ల పెట్టుబడులకు ఆమోదం లభించింది. తద్వారా 67,218 మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. దాదాపు 3 గంటల పాటు సుదీర్ఘంగా సాగిన ఎస్ఐపీబీ సమావేశం..ఇంధన రంగంతో పాటు ఫుడ్ ప్రాసెసింగ్, ఐటీ, ఏరో స్పేస్, ఆటోమొబైల్ మాన్యుఫాక్చరింగ్ రంగాలతో పాటు పర్యాటకానికి ఊతం ఇచ్చేలా ఆతిథ్య రంగానికి చెందిన ప్రాజెక్టులకు ఆమోదాన్ని తెలియచేసింది. రైడెన్ ఇన్ఫోటెక్ డేటా సెంటర్ ద్వారా దేశంలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడిని ఏపీకి సాధించటంపై ఐటీ శాఖామంత్రి నారా లోకేష్‌కు ముఖ్యమంత్రి, మంత్రులు అభినందనలు తెలియచేశారు. క్వాంటం వ్యాలీ తరహాలోనే డేటా సెంటర్లు ఏపీకి టెక్నాలజీ గేమ్ చేంజర్‌గా మారతాయని అన్నారు. కేవలం 15 నెలల కాలంలో పెట్టుబడుల ప్రయత్నాలు సత్ఫలితాలు ఇస్తున్నాయని సీఎం ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. డేటా సెంటర్లతో ఓ ఎకో సిస్టం వస్తోందని.. విశాఖ నగరం తదుపరి స్థాయి ఏఐ సిటీగా మారుతుందని ముఖ్యమంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు. విద్యుత్ తక్కువ ధరకు అందిస్తే ఐటీ రంగానికి మేలు జరుగుతుందని సీఎం వ్యాఖ్యానించారు. ఇప్పటి వరకూ జరిగిన 11 ఎస్ఐపీబీల ద్వారా రూ.7.07 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపారు. ఈ ప్రాజెక్టుల ద్వారా 6.20 లక్షల మందికి నేరుగా ఉద్యోగాలు దక్కనున్నాయి. క్వాంటం వ్యాలీ తరహాలోనే రాష్ట్రానికి వస్తున్న ఈ డేటా సెంటర్లు టెక్నాలజీ రంగంలో కీలక మలుపు అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. విశాఖ పారిశ్రామిక అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన ఎకనమిక్ కారిడార్ తరహాలోనే రాయలసీమకూ ఓ ప్రత్యేక కారిడార్‌ను ఏర్పాటు చేయాల్సి ఉందని ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ప్రతిపాదించారు. ఆమేరకు మూడు ప్రాంతాలను పారిశ్రామిక జోన్లుగా విభజించి అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. తూర్పుగోదావరి నుంచి శ్రీకాకుళం వరకూ విశాఖ ఎకనామిక్ రీజియన్‌ను ఏర్పాటు చేస్తున్నామని అదే తరహాలో అమరావతి కేంద్రంగా ఉమ్మడి పశ్చిమ గోదావరి నుంచి ప్రకాశం వరకూ ఒక ఆర్థిక ప్రగతి రీజియన్‌ను , నెల్లూరు, రాయలసీమ జిల్లాలతో మరో ఎకనామిక్ డెవలప్మెంట్ రీజియన్లను ఏర్పాటు చేసుకోవాలని సీఎం సూచించారు. ప్రస్తుతం రాయలసీమ ప్రాంతంలో ఏరో స్పేస్, ఎలక్ట్రానిక్స్ , డ్రోన్ సిటీలతో పాటు ఆటోమొబైల్ కారిడార్లు అభివృద్ధి అవుతున్నాయని సీఎం అన్నారు. వీటితో పాటు ఉద్యాన పంటలకు కేంద్రంగా ఉన్న రాయలసీమ ఆగ్రో ప్రాసెసింగ్ హబ్‌గా మారుతోందని త్వరలోనే ప్రపంచ ప్రసిద్ధి చెందిన కేంద్రంగా ఈ ప్రాంతం మారుతుందని అన్నారు. అమరావతి రాజధాని నగరం క్వాంటం వ్యాలీతో నాలెడ్జి ఎకానమీ కేంద్రంగా మారుతుందని సీఎం అన్నారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లును కూడా అతిపెద్ద పారిశ్రామిక ప్రాంతంగా తయారు చేయాలని.. దీని కోసం ల్యాండ్ బ్యాంక్‌ను సిద్ధం చేసుకుని ప్రాజెక్టులను ఆహ్వానించాలని అన్నారు. రాష్ట్రంలో ఏ ప్రాజెక్టు వచ్చినా ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని సీఎం ఆదేశించారు. అభివృద్ధిని ఎవరు అడ్డుకున్నా ఉపేక్షించబోమని ముఖ్యమంత్రి తేల్చి చెప్పారు. రాష్ట్రంలోని అన్ని పారిశ్రామిక ప్రాజెక్టులను రైల్వే లైన్‌కు కూడా అనుసంధానిస్తే లాజిస్టిక్స్ వ్యయం తగ్గి ఆయా ప్రాజెక్టులకు ప్రయోజనం కలుగుతుందని సీఎం అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో విలువ జోడింపుపైనా దృష్టి పెట్టాలని అన్నారు. అలాగే ఆతిథ్య రంగానికి చెందిన ప్రాజెక్టులపైనా ప్రత్యేకంగా దృష్టి పెట్టి పర్యాటకులకు నాణ్యమైన వసతి లభించేలా చూడాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న వివిధ కేటగిరీల హోటళ్లకు అనుబంధంగా ఎకో సిస్టం కూడా వచ్చేలా చూడాలని సూచించారు. తిరుపతిలో ఉన్న కలినరీ ఇనిస్టిట్యూట్‌ను డీమ్డ్ యూనివర్సిటీగా హోదా పెంచి వివిధ సంస్థలను అనుసంధానించాలని పేర్కొన్నారు. కూచిపూడి, థింసా లాంటి సంప్రదాయాలతో పాటు వివిధ ఎక్స్ పీరియన్స్ సెంటర్లను ఏర్పాటు చేసే అంశంపై దృష్టి పెట్టాలని అన్నారు. ఇటీవల విజయం సాధించిన విజయవాడ ఉత్సవ్ తరహాలోనే విశాఖ, రాజమహేంద్రవరం లాంటి చోట్ల కూడా ఉత్సవ్‌లను నిర్వహించాలని సూచించారు. అమెరికాలో వర్జీనియా నగరం డేటా వ్యాలీగా ఉందని.. ప్రస్తుతం విశాఖ కూడా రైడెన్, గూగుల్ ప్రాజెక్టులతో డేటా వ్యాలీగా రూపొందుతుందని ఐటీ మంత్రి నారా లోకేష్ ముఖ్యమంత్రికి వివరించారు. టీసీఎస్ సంస్థ కూడా ఇక్కడ త్వరలోనే క్యాంపస్‌ను ప్రారంభించనుందని.. ఒక్క విశాఖ నగరంలోనే 5 లక్షల మందికి ఉద్యోగాల కల్పన లక్ష్యంగా పనిచేస్తున్నామని మంత్రి తెలిపారు. దీనిపై స్పందించిన సీఎం.. ఐటీ సంస్థల్లు, అందులో పనిచేసే ఉద్యోగులకు హౌసింగ్‌తో పాటు రహదారులు, ఇతర మౌలిక వసతులు ఉండేలా ప్రణాళికలు చేయాలని సూచించారు. మాస్టర్ ప్లాన్‌తో స్థానిక టౌన్ షిప్‌లు ఏర్పాటు చేయాలని అన్నారు. అనకాపల్లి నుంచి విజయనగరం వరకూ ఉన్న ప్రాంతాన్ని అభివృద్ధి చేసే అవకాశం ఉందని ముఖ్యమంత్రి వివరించారు. వీటితో పాటు 5 లక్షల మంది వర్క్ ఫ్రమ్ హోమ్ ద్వారా ఉద్యోగాలు చేసుకునే అవకాశం కల్పించేలా చర్యలు చేపట్టాలని అన్నారు. రామాయపట్నం సమీపంలో వస్తున్న భారత్ పెట్రోలియం కార్పొరేషన్ రిఫైనరీతో పాటు ఆర్సెలార్ మిట్టల్, రైడెన్ డేటా సెంటర్ లాంటి భారీ ప్రాజెక్టులు ప్రారంభం అయ్యే వరకూ పర్యవేక్షణ చేసేలా ప్రత్యేక అధికారులను నియమించాలని అన్నారు. పారిశ్రామిక ప్రాజెక్టులకు లాజిస్టిక్స్‌ను ఇంటిగ్రేట్ చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్రంలోని పారిశ్రామిక ప్రాంతాలు, నీటి సరఫరా, వినియోగం లాంటి అంశాలపై మాస్టర్ ప్లాన్ రూపొందించాలని అధికారులను సీఎం ఆదేశించారు. 2028 నాటికల్లా జిందాల్ స్టీల్ ప్లాంట్ పూర్తి చేసేలా చూడాలని సీఎం పరిశ్రమల శాఖను ఆదేశించారు. ఎస్ఐపీబీ సమావేశానికి మంత్రులు నారా లోకేష్, కె.అచ్చెన్నాయుడు, పి.నారాయణ, టీజీ భరత్, కందుల దుర్గేష్, బీసీ జనార్ధన్ రెడ్డి, వాసంశెట్టి సుభాష్, అనగాని సత్యప్రసాద్‌తో పాటు సీఎస్ కె.విజయానంద్, పరిశ్రమలు, ఐటీ, ఫుడ్ ప్రాసెసింగ్, పర్యాటకం, ఆర్థికశాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# వైసీపీ గూటికి ఆమంచి



**ఒంగోలు :** పోయిన చోటే వెతుక్కోవాలని చూస్తున్నారు వైయస్ జగన్మోహన్ రెడ్డి. రాష్ట్రంలో మూడు ప్రాంతాల్లో బలపడాలని భావిస్తున్నారు. పార్టీ నుంచి వెళ్లిపోయిన వారి స్థానంలో కొత్తవారిని నియమించాలని చూస్తున్నారు. శ్రీకాకుళం నుంచి అనంతపురం వరకు పక్క ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు. అందులో భాగంగానే ఈ నెల 9న ఉత్తరాంధ్రలో పర్యటించనున్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు సంబంధించి కూటమి ప్రభుత్వంపై సమరం మొదలు పెట్టనున్నారు. దానిని చివరి వరకు కొనసాగించాలని చూస్తున్నారు. 2003లో వైయస్ రాజశేఖర్ రెడ్డి ఫార్ములాను అనుసరించనున్నారు. రాజకీయంగా అవకాశాలు లేని బలమైన నేతలను తన వైపు తిప్పుకోవాలని చూస్తున్నారు. అందులో భాగంగా ప్రకాశం జిల్లాలో ఒక బలమైన నేతను పార్టీలోకి తీసుకురావాలని భావిస్తున్నారు. ఈ విషయంలో వై వి సుబ్బారెడ్డి చురుకైన పాత్ర పోషిస్తున్నారు. అక్కడ బాలినేని శ్రీనివాస్ రెడ్డి ద్వారా జరిగిన డ్యామేజ్ ను భర్తీ చేసేందుకు ఆమంచి కృష్ణమోహన్ రంగంలోకి దించనున్నట్లు తెలుస్తోంది.వైయస్సార్ కాంగ్రెస్ ఆవిర్భావం నుంచి ప్రకాశం జిల్లా ఆ పార్టీకి వెన్నుదన్నుగా నిలుస్తూ వస్తోంది. ఆ పార్టీకి బలమైన నేతగా బాలినేని శ్రీనివాస్ రెడ్డి ఉండేవారు. ఈయన వై వి సుబ్బారెడ్డి కి స్వయానా బావ. వైయస్ జగన్మోహన్ రెడ్డికి సుబ్బారెడ్డి బాబాయ్ అవుతారు. ఈ లెక్కన శ్రీనివాస్ రెడ్డి కూడా జగన్మోహన్ రెడ్డికి సమీప బంధువు. అందుకే వైయస్ రాజశేఖర్ రెడ్డి బాలినేని కి ఎనలేని ప్రాధాన్యం ఇచ్చారు. 2004లో తొలిసారిగా టిక్కెట్ ఇవ్వగా ఆయన గెలిచారు. దీంతో తన మంత్రివర్గంలోకి తీసుకున్నారు. 2009లో గెలిచిన బాలినేని ని మరోసారి మంత్రి పదవి ఇచ్చారు రాజశేఖర్ రెడ్డి. రాజశేఖర్ రెడ్డి అకాల మరణంతో జగన్ వెంట అడుగులు వేశారు బాలినేని. 2014లో బాలినేని ఓడిపోగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉండిపోయింది. ఆ సమయంలో ఎమ్మెల్సీ పదవి ఇచ్చి గౌరవించారు బాలినేని. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చింది. ఎమ్మెల్యేగా గెలిచిన బాలినేని ని మంత్రిని చేశారు జగన్. కానీ విస్తరణలో తొలగించేసరికి తీవ్ర మనస్థాపానికి గురయ్యారు. అది మొదలు అనేక రూపాల్లో జగన్మోహన్ రెడ్డికి ఇబ్బందులు కు గురి చేస్తూ వచ్చారు. అయితే ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత జనసేనలో చేరిపోయారు బాలినేని.అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి వెళ్తూ బాలినేని జగన్మోహన్ రెడ్డి పై సంచలన వ్యాఖ్యలు చేశారు. అనేక రూపాల్లో ఆరోపణలు చేస్తూ వచ్చారు. ఇవి జగన్మోహన్ రెడ్డిని ఎంతో బాధించాయి. అలాగని ప్రకాశం జిల్లాలో బలమైన నేతలు లేరు. కరణం బలరాం ఉన్న ఆశించిన స్థాయిలో ప్రభావం చూపడం లేదు. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి స్థానికేతరుడు. ఇటువంటి పరిస్థితుల్లో బలమైన నేత ఇప్పుడు జగన్మోహన్ రెడ్డికి అవసరం. బాబాయ్ వై.వి సుబ్బారెడ్డి ఉన్నారు. కానీ క్షేత్రస్థాయిలో పనిచేసే నాయకుడు అవసరం. అందుకే ఇప్పుడు ఆమంచి కృష్ణమోహన్ వైపు జగన్ మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. ఆయనతో రాయబారాలు పూర్తయ్యాయని? త్వరలో ఆమంచి కృష్ణమోహన్ వైసీపీలో చేరుతారని ప్రకాశం జిల్లాలో ప్రచారం జరుగుతోంది.కాంగ్రెస్ పార్టీ ద్వారా పొలిటికల్ ఎంట్రీ ఇచ్చారు ఆమంచి కృష్ణమోహన్. 2000లో వేటపాలెం కాంగ్రెస్ పార్టీ జడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. 2009లో దివంగత రోశయ్య ప్రోత్సాహంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి చీరాల నుంచి గెలిచారు. 2014లో ఆయనకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ టికెట్ లభించలేదు. ఇండిపెండెంట్ గా పోటీ చేసి గెలిచారు. రికార్డ్ సృష్టించారు. అనంతరం తెలుగుదేశం పార్టీలో చేరారు. కానీ 2019 ఎన్నికలకు ముందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. కానీ ఆ ఎన్నికల్లో అనూహ్యంగా టిడిపి అభ్యర్థి కరణం బలరాం చేతిలో ఓడిపోయారు. అయితే ఎమ్మెల్యేగా గెలిచిన కరణం బలరాం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరడంతో.. ఆమంచి కృష్ణమోహన్ తీవ్ర మనస్థాపానికి గురయ్యారు. ఆ ఇద్దరు నేతల మధ్య జరిగిన ఆధిపత్యంలో కరణం బలరాం వైపు జగన్ నిలిచారు. దీంతో ఆమంచి కృష్ణమోహన్ మనస్థాపానికి గురై 2024 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసి వైసీపీని దెబ్బతీశారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో ఉన్న ఆమంచి కృష్ణమోహన్ జనసేనలో చేరుతారని ప్రచారం సాగుతోంది. కానీ ఆయనను వైసీపీలోకి తీసుకొచ్చేందుకు వైవి సుబ్బారెడ్డి ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. త్వరలో జగన్మోహన్ రెడ్డి సమక్షంలో వైసీపీలో చేరడం ఖాయమని తెలుస్తోంది. మరి అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి..

# డ్రోన్ సిటీకి గ్రీన్ సిగ్నల్

**కర్నూలు :** ఏపీకి ఎనలేని ప్రాధాన్యమిస్తోంది కేంద్రం. ముఖ్యంగా ఎన్డీఏ మూడోసారి అధికారంలోకి వచ్చిన తరువాత ఏపీకి అధిక ప్రాధాన్యం ఇస్తూ వస్తోంది. ప్రధాని నరేంద్ర మోడీ తరచూ ఏపీలో పర్యటిస్తూ కీలక ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తూ వస్తున్నారు. మరోసారి ఈనెల 16న ఏపీలో పర్యటించనున్నారు ప్రధాని నరేంద్ర మోడీ. అయితే కేవలం శ్రీశైలం ఆలయ సందర్శనే కాకుండా ప్రధాని కర్నూలులో డ్రోన్ సిటీకి శంకుస్థాపన చేస్తారని సీఎం చంద్రబాబు ప్రకటించారు. అందుకు సంబంధించి ఏర్పాట్లను చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రధాని పర్యటనకు సంబంధించి సచివాలయంలో ఆర్టీజీఎస్ కమాండ్ కంట్రోల్ రూమ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు సీఎం చంద్రబాబు. అధికారులకు కీలక ఆదేశాలు ఇచ్చారు.అమరావతిని డ్రోన్ల హబ్ గా మార్చాలని చంద్రబాబు నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు కర్నూలులో డ్రోన్ల సిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా ప్రతిష్టాత్మకంగా ఈ ప్రాజెక్టును ప్రారంభించనున్నారు. డిసెంబర్లో ఏపీలో భారీ డ్రోన్ షో నిర్వహించాలని కూడా నిర్ణయం తీసుకున్నారు. అన్ని రంగాల్లో డ్రోన్ల వినియోగం పెరగాలని.. ఆ దిశగా ప్రోత్సహించాలని అధికారులను ఆదేశించారు. డ్రోన్ సిటీ అనేది చంద్రబాబు డ్రీమ్ ప్రాజెక్ట్. ప్రధాని నరేంద్ర మోడీ ఈనెల 16న కర్నూలులో పర్యటించనున్నారు. మూడు లక్షల మందితో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. అదే వేదికపై ప్రధాని చేతుల మీదుగా డ్రోన్ సిటీని ప్రారంభించనున్నారు. కాగా ప్రధాని నరేంద్ర మోడీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రోడ్ షో నిర్వహించనున్నారు.ప్రధాని నరేంద్ర మోడీ శ్రీశైలం ఆలయ సందర్శన సందర్భంగా పురావస్తు శాఖ ప్రదర్శన ఏర్పాటు చేయనుంది. ఆలయ సంపద గురించి ప్రధానికి వివరించి ప్రయత్నం చేయనుంది. మరోవైపు భారీ బహిరంగ సభ ఏర్పాటుకు సంబంధించి అధికారులకు కీలక ఆదేశాలు ఇచ్చారు చంద్రబాబు. దాదాపు మూడు లక్షల మందితో భారీ బహిరంగ సభకు ప్లాన్ చేస్తున్నారు. ఇదే సభలో కేంద్రం తీసుకొచ్చిన జీఎస్టీ సంస్కరణల వల్ల ప్రజలకు కలిగే ప్రయోజనాలను వివరించనున్నారు

## ఏకపక్ష నిర్ణయాలేనా

-మొదటిపేజీ తరువాయి

నుంచి ద్వితీయ శ్రేణి నాయకుల వరకూ కలసి కట్టుగా పనిచేసి పార్టీల అభ్యర్థులు విజయం సాధించడానికి సమన్వయ కమిటీ దోహదపడింది. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు కూడా ఒక నిర్ణయం తీసుకున్నారు. కూటమి అధికారంలోకి వస్తే ఇతర పార్టీల నుంచి ఎవరినైనా చేర్చుకోవాలనుకుంటే అందులో సమన్వయ కమిటీలో చర్చించి నిర్ణయం తీసుకోవాలని కూడా అనుకున్నారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రం మూడు పార్టీలు సమన్వయ కమిటీ విషయమే మర్చిపోయారు. దీనివల్ల మూడు పార్టీల్లో నియోజకవర్గ స్థాయిలో విభేదాలు తలెత్తుతున్నాయి. రాష్ట్ర స్థాయి సమన్వయ కమిటీ మాదిరిగానే జిల్లా స్థాయిలోనూ సమన్వయ కమిటీలను ఏర్పాటు చేసుకోవాలన్న కూటమి నిర్ణయం కార్య రూపం దాల్చలేదు. దీంతో ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా తయారయ్యారు. కేవలం ఇన్ ఛార్జుల మంత్రులు మాత్రమే నేతల మధ్య విభేదాలను పరిష్కరించాల్సి వస్తుంది. అయితే ఇది సరిపోదని, జిల్లా స్థాయిలో మూడు పార్టీలతో సమన్వయ కమిటీని ఏర్పాటు చేయడమే కాకుండా రాష్ట్ర స్థాయి సమన్వయ కమిటీని కూడా యాక్టివ్ చేయాలన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. నియోజకవర్గాల్లో గెలిచిన ఎమ్మెల్యేలు తమ గెలుపునకు కృషి చేసిన పార్టీ కార్యకర్తలకే పదవులు, కాంట్రాక్టులు దక్కేలా చూస్తుండటంతో మిగిలిన రెండు పార్టీల నేతలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర స్థాయి కమిటీని యాక్టివ్ చేయడంతో పాటు జిల్లా స్థాయి సమన్వయ కమిటీలను ఏర్పాటు చేయాలన్న డిమాండ్ వినిపిస్తుంది. జనసేన పార్టీతో సమన్వయం కోసం తెలుగుదేశం పార్టీ ఐదుగురు సభ్యులతో కమిటీని ఏర్పాటు చేసింది. నాటి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కే అచ్చన్నాయుడు, యనమల రామకృష్ణుడు, పయ్యావుల కేశవ్, మాజీ మంత్రి పితాని సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సభ్యులుగా నియమితులయ్యారు. అధినేత చంద్రబాబు ఆదేశాల మేరకు జనసేన, టీడీపీ మధ్య సమన్వయం కోసం ఈ కమిటీ పని చేస్తుందని నాడు తెలిపింది. జనసేన నుంచి కూడా నాదెండ్ల మనోహర్ తో పాటు మరికొందరి నేతలు నియమించారు. ఐదుగురు సభ్యులతో కమిటీని నియమించినా ఎన్నికలు, పొత్తు, దాని తర్వాత మాత్రం అది కనుమరుగవ్వడంతోనే ఇప్పుడు పార్టీల్లో కిందస్థాయి నేతల మధ్య సఖ్యత లేదన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

## కోనసీమ జిల్లాలో భారీ అగ్నిప్రమాదం..

-మొదటిపేజీ తరువాయి

తీవ్రంగా గాయపడిన ఇద్దరిని అనపర్తి ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మిగిలిన వారిని ప్రైవేటు ఆస్పత్రులకు తరలించారు. అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదం జరిగిన సమయంలో 40 మంది కార్మికులు అందులో పనిచేస్తున్నారు. భారీ పేలుడు ధాటికి బాణసంచా తయారీ కేంద్రం షెడ్డు గోడ కూలింది. శిథిలాల కింద మరికొందరు ఉండొచ్చని సమాచారం. ఘటనాస్థలిని రామచంద్రపురం ఆర్డీవో అఖిల పరిశీలించారు. ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ మహేశ్‌కుమార్ స్పందించారు. వారం క్రితమే బాణసంచా తయారీ కేంద్రాన్ని స్థానిక పోలీసులు, రెవెన్యూ సిబ్బంది పరిశీలించి అన్ని రక్షణ చర్యలు ఉన్నట్లు నివేదిక ఇచ్చినట్లు తెలిపారు. అగ్నిప్రమాద నివారణ పరికరాలను గోదాము యజమానులు సక్రమంగా వినియోగించారా? లేదా? అనే విషయాన్ని పరిశీలిస్తున్నామని చెప్పారు. ప్రమాదానికి గల కారణాలను తెలుసుకుంటున్నామన్నారు.

### సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

బాణసంచా పేలుడు ఘటనపై సీఎం చంద్రబాబు (%జష్ట్రుఅనత్శీఝఎబ%) దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దీనిపై అధికారులతో ఆయన మాట్లాడారు. ప్రమాదంలో పలువురు చనిపోవడంపై సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదానికి గల కారణాలు, ప్రస్తుత పరిస్థితి, సహాయకచర్యలు, వైద్యసాయంపై వివరాలను అధికారుల నుంచి ఆయన తెలుసుకున్నారు. ఘటనాస్థలికి వెళ్లి సహాయకచర్యల్లో పాల్గొనాలని చంద్రబాబు ఆదేశించారు. మరోవైపు ఈ ఘటనపై హోంమంత్రి అనిత (%ఝఅస్త్రుశ్రీఝజూబఎఱ ాూఅఓ్ఖ్జు%) దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జిల్లా ఎస్పీ, అగ్నిమాపక శాఖ అధికారులతో ఆమె మాట్లాడారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. బాధిత కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని మంత్రి తెలిపారు.

## టీడీపీ నేతల మధ్య సమన్వయం కరువు



**గుంటూరు :** తెలుగుదేశం పార్టీ కేంద్ర పార్టీ కార్యాలయం సక్రమంగా పనిచేయడం లేదా? పార్టీ కార్యాలయం వల్లనే పార్టీ ఇన్ని రకాలుగా ఇబ్బందులు పడుతుందా? నేతల మధ్య సమన్వయం లేకపోవడానికి కూడా పార్టీ కేంద్ర పార్టీ కార్యాలయం అనుసరిస్తున్న మెతక వైఖరి అని చెబుతున్నారు. చంద్రబాబు నాయుడు చేతుల్లోకి తెలుగుదేశం పార్టీ వచ్చిన తర్వాత 1995 నుంచి ప్రభుత్వంలోనూ, పార్టీలోనూ ఏం మాట్లాడాలన్నా అది ముందు తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయానికి సమాచారం ఇవ్వాల్సి ఉండేది. నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో హైదరాబాద్ నగరంలోని జూబ్లీహిల్స్ లో ఉన్న ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ లో మీడియా సమావేశం పెట్టాలన్నా, లేకపోతే అసెంబ్లీ సమావేశాల్లో ఏ విషయాలను అయినా ప్రస్తావించాలన్నా ముందుగా పార్టీ కేంద్ర కార్యాలయానికి సమాచారం అందించాల్సి వచ్చేది. ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ లో ఉండే... ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ లో ఉండే లైబ్రరీలో అన్ని అంశాలకు సంబంధించిన విషయాలు.. అసెంబ్లీ చట్టాలకు సంబంధించిన సమగ్ర సమాచారం లభ్యమయ్యేది. నాడు దేవేందర్ గౌడ్ నుంచి కింది స్థాయి నేత వరకూ లైబ్రరీకి వెళ్లే అలవాటు ఉండేది. వారు అసెంబ్లీ సమావేశాల్లోనో, మీడియా సమావేశాల్లోనూ మాట్లాడాలంటే లైబ్రరీకి వెళ్లి తాము మాట్లాడబోయే అంశానికి సంబంధించిన వాటిపై అధ్యయనం చేసేవారు. గతంలో ఉన్న విషయాలను కూడా వారు ఆకళింపు చేసుకునే వారు. అధికారంలో ఉన్నప్పుడైనా, లేకపోయినా సరే ఖచ్చితంగా ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ కు వచ్చి అందుకు సంబంధించిన అంశాలను పరిశీలించేవారు. కానీ రాష్ట్ర విభజన జరిగిన తర్వాత ఆ సంప్రదాయానికి నేతలు నీళ్లొదిలేశారు. మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయానికి వారికి కేటాయించే సమయంలో మాత్రమే ఎమ్మెల్యేలు వస్తున్నారు. సబ్జెక్ట్ పై అవగాహన కోసం కానీ, తాము మాట్లాడలనుకున్న విషయాలను పార్టీ కేంద్ర కార్యాలయానికి తెలియపర్చేందుకు ఇష్టపడటం లేదు. పార్టీ కేంద్ర కార్యాలయం కూడా దీనిని పట్టించుకోవడం లేదు. సీనియర్ నేతలకు మాత్రమే ఈ విషయం తెలుసు. ఇప్పుడంతా కొత్త తరం నాయకులు కావడంతో పార్టీ కేంద్ర కార్యాలయాన్ని అసలు పరిగణనలోకి తీసుకోవడం లేదు. దీంతోనే సమస్యలు వస్తున్నాయన్న అభిప్రాయం టీడీపీ సీనియర్ నేతల్లో వ్యక్తమవుతుంది. చంద్రబాబు నాయుడు, లోకేశ్ పాలనలో బిజీగా ఉండటంతో పార్టీ కేంద్ర కార్యాలయం చూసుకోవాల్సి ఉన్నా వాటిని పట్టించుకోకపోవడంతో ఈ రకమైన సమస్యలు అసెంబ్లీలో గాని, బయట గాని తలెత్తుతున్నాయన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. ఇప్పటికైనా పార్టీ కేంద్ర కార్యాలయంలో ఇందుకు సంబధించి బలోపేతం చేస్తే బాగుంటుందన్న సూచనలు వస్తున్నాయి.

## డాక్టర్ వై.ఎస్.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జి.ఎస్.టి 2.0వ్యాసరచన పోటీలు



**వెదురు కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్ 08:**
డా.వై.ఎస్.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జి.ఎస్.టి 2.0 కార్యక్రమం సందర్భంగా వ్యాస రచన, వక్తృత్వం, ఫోటో ఎగ్జిబిషన్ వంటి పోటీలు నిర్వహించి విద్యార్థుల ప్రతిభను ప్రోత్స హించారు. వక్తృత్వం పోటీలో విద్యార్థులు జి.ఎస్.టి 2.0లో కొత్త మార్పులు, పారదర్శకత అంశాలపై ఉత్సాహంగా మాట్లాడారు. వ్యాసరచన పోటీలో అనేక సృజనాత్మక ఆలోచనలు ప్రతిబింబించగా, ఫోటో ఎగ్జిబిషన్‌లో ఆర్థిక వ్యవస్థపై చక్కటి చిత్రాలు ప్రదర్శించబడ్డాయి. విజేతలకు ప్రిన్సిపాల్ డా.బి.అన్నపూర్ణ శారద బహుమతులు అందజేశారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ, "ఇలాంటి పోటీలు విద్యార్థుల్లో ఆర్థిక అవగాహనను పెంపొందిస్తా యి" అని పేర్కొన్నారు. వైస్ ప్రిన్సిపాల్ డా. బి.ఎల్.పి.లత, ఐక్యు ఏసి సమన్వయకర్తలు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఈ నెల 11న ఉచిత వైద్య శిబిరం నిర్వహణ

## డిఆర్డిఏ పిడి శ్రీదేవి



**చిత్తూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్ 08:**
ఈ నెల 11వ తేదీన పి.వి.కె.ఎన్ కళాశాల నందు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గు మళ్ల ప్రసాదరావు, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, చిత్తూరు శాసన సభ్యులు గురజాల జగ న్మోహన్‌ల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని డిఆర్డిఏ పిడి శ్రీ దేవి తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని డిఆర్డిఏ సమావేశ మందిరంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్డిఏ పిడి మాట్లాడుతూ.. ఈనెల 11వ తేదీన చిత్తూరు పార్లమెంటు సభ్యులు, జిల్లా కలెక్టర్, చిత్తూరు పార్లమెంటు సభ్యుల వారి ఆద్వర్యంలో పి.వి.కె.ఎన్ కళాశాల నందు జరుపబోవు "ఉచిత వైద్య శిబిరం"నకు సంబందించి ఈ రోజు అనగా 08/10/2025 డి.ఆర్. డి.ఎ సమావేశ మందిరము నందు నోడల్ అధికారిగా నియ మింపబడిన పథక సంచాలకులు, డి.ఆర్.డి.ఎ వారి అద్వర్యంలో సంబంధిత అధికారు లతో చర్చించి ప్రణాళికలు సిద్ధం చేయాలని నిర్ణయించడమైనదని, అదే విధంగా సంబంధి త అధికారుల బృందం పి.వి.కె.ఎన్ కళాశాల సముదాయాన్ని సందర్శించి ఉచిత వైద్య శిబిరంనకు సంబంధించిన రూముల ఏర్పాటు మరియు కావలసిన సదుపాయములపై కూడా నిర్ణయము తీసుకోవడమైనది.

# అభివృద్ధి పనులకు నివేధికలు సిద్ధం చేయండి

## మండల ప్రత్యేక అధికారులు జిల్లా కలెక్టర్ సునీత కుమార్ సూచన



**చిత్తూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్ 08:**
జిల్లాలోని వివిధ మండల ప్రత్యేక అధికారులు, వివిధ సంక్షేమ వసతుగృహాలను, అంగన్వాడి కేంద్రాలను, ఓవర్ హెడ్ ట్యాంకులను క్షేత్రస్థాయిలో మాసానికి రెండుసార్లు తనిఖీలు చేసి సమస్యలను గుర్తించి నివేదికలను తయారుచేసి సంబంధిత హెచ్‌ఓడీలకు అందజేయాలి అని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యేక అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారాజిల్లాలోని అంగన్వాడీ కేంద్రాల సమస్యలపై దృష్టి సారించాలి ఎస్‌సి, ఎస్‌టి, బిసి మరియు కేజిబివి వసతి గృహాలలో త్రాగునీరు, మరుగుదొడ్లు సమస్యలపై తనిఖీలు నిర్వహించి నివేదికలను మండల ప్రత్యేక అధికారులు సిద్ధం చేయాలని ఆదేశించారు నిధులకు ఎలాంటి కొరత లేదని, అంగన్వాడి కేంద్రాలకు 10 లక్షలు, వివిధ వసతి గృహాల అభివృద్ధి చేయడానికి 20 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయడానికి, కృత నిశ్చయంతో ఉన్నామని అందుకు కావలసిన నిధులు 15 కమిషన్, జడ్పీ నిధుల నుంచి అందజేయడానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు, వసతి గృహాలు తనిఖీ చేసినప్పుడు సంక్షేమ వసతి అధికారి, ఉన్నాడా లేడా, పిల్లలకు మౌలిక వసతులు ఉన్నాయా లేవా గుర్తించాలని, పిల్లలు ఎలా చదువుతున్నారు, ప్రోగ్రెస్ రిపోర్టర్లను పరిశీలించాలని ఆదేశించారు, వసతి గృహాలలో శానిటేషన్ పరిశీలించి అందుకు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు, సంక్షేమ వసతు గృహాలలో వంటగదిలను పరిశీలించాలన్నారు అదేవిధంగా అంగన్వాడి కేంద్రాలు పనితీరు ఎలా ఉన్నది, పిల్లలకి ఇచ్చే పౌష్టికాహారం పరిశీలించాలని ఏవైనా లోపాలు ఉంటే నివేదికల రూపంలో సిద్ధం చేయాలని ఆదేశించారు, రాబోయే కాలంలో జిల్లాలో పకృతి వైపరీత్యాల వల్ల వర్షాలు అధికంగా వస్తాయని, గ్రామాలలో ఓవర్ హెడ్ ట్యాంకును పరిశుభ్రంగా ఉండే విధంగా, జెసిబి తో ముళ్ళ పొదలను చెత్తను తొలగించాలని అందుకు పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో పనులు జరుగుతున్నయా లేదా పరిశీలించాలని ఆదేశించారు, అనంతరం ఆగస్టులో మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించిన కొన్ని సమస్యలను కలెక్టర్ ఆమోదించడం జరిగింది వెంటనే పనులు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పూతలపట్టు మండలంలో పేట మిట్ట వద్ద అంగన్వాడి కేంద్రానికి ఫ్యాను, త్రాగునీటి పైపులైన్లు పనులు చేపట్టాలని ఆదేశించారు. బంగారు పాల్యం వై బండపల్లి అంగన్వాడి కేంద్రంలో లీకేజ్ జరుగుతున్న విషయాన్ని స్పెషల్ ఆఫీసర్ తెలపగా వెంటనే నిధులు మంజూరు చేశారు, బైరెడ్డిపల్లి అంగన్వాడి కేంద్రాన్ని మరమ్మత్తు పనులకు ఆమోదం తెలిపారు, స్వచ్ఛభారత్ అమలులో భాగంగా చౌడేపల్లి అంగన్వాడి భవనానికి మరమతులకు పరమత్తులకు ఆమోదించాడు, గంగాధర్ నెల్లూరు నందు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మరమత్తు పనులకు ఆమోదం తెలిపాడు., గుడిపల్లి, పీహెచ్ సెంటర్ నందు, త్రాగునీటి పైపులైన్లు, మరుగుదొడ్లు, సెప్టిక్ ట్యాంక్ పనులను ఆమోదించారు. మండల ప్రత్యేక అధికారులు మండలానికి మీరు ప్రత్యేక అధికారులుగా ఉండాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో పర్యటనలు నామమాత్రగా చేయకండి. వాస్తవ పరిస్థితులు గుర్తించి నివేదికలా అందజేయాలని ఆదేశించారు. ఈ సమస్యలు పరిష్కరించరా లేదా ఏ దశలో ఉన్నాయో, ఆర్థిక సంబంధించిన సమస్యల, లేక ఆర్థికేతర సమస్యల గుర్తించాలని ఆదేశించారు. ఈ సమస్యలు పరిష్కారం పై త్వరలో జిల్లా స్థాయిలో సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

# ఇది మంచి ప్రభుత్వం ప్రజల అభివృద్ధి కోరే ప్రభుత్వం.

## కమ్మ కండిగ గ్రామంలో పల్లెనిద్ర చేపట్టిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్

**ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్ 08:**
కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వం ప్రజల అభివృద్ధి కోరే ప్రభుత్వం అని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ అన్నారు. బుధవారం రాత్రి ఎస్ఆర్ పురం మండలం కమ్మ కండిగ పంచాయతీలో పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టారు. గ్రామంలో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు గ్రామంలో ప్రజా ఫిర్యాదులను స్వీకరించారు. గ్రామాభివృద్ధికి ఇంకా ఏమి కావాలి అని గ్రామస్తులను కోరారు. కమ్మకండిగా ప్రజలతో సరదాగా నవ్వుతూ అందరిని పలకరించారు. గ్రామంలో అవ్వ తాతలను ఆప్యాయంగా పలకరించారు ప్రతినెల 1వ తేదీ పెన్షన్లు వస్తున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పది రోజుల క్రితం భారీ వర్షానికి రహదారి కల్వర్టు దుస్థితికి చేరింది. అలాగే గ్రామస్తులు రాకపోకలు అంతరాయం కలిగిన విషయం తెలిసిన వెంటనే జిల్లా కలెక్టర్ కు అలాగే ఇరిగేషన్ శాఖ ఎస్ ఈ కి తెలియపరిచి వెంటనే నూతన కల్వర్టు కు ప్రపోజల్ చేయడం జరిగింది, అనంతరం కమ్మకండిగా గ్రామస్తులతో పల్లెనిద్ర చేయడం జరిగింది. ఈ



కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు కమ్మకండిగా మాజీ సర్పంచ్ కుప్పయ్య,జనసేనా ఇంచార్జి యుగంధర్ ,బీజేపీ ఇన్చార్జి రాజేంద్ర ,యాదవ సాధికార సమితి జిల్లా అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్ రాజశేఖర్ నాయుడు సహకార సంఘ అధ్యక్షుడు నిరంజన్ రెడ్డి ,డైరెక్టర్ నాగరాజ్, పుల్లూరు బాబు,పుల్లూర్ సర్పంచ్ భావ్య పవన్ ,నియోజకవర్గం ఎస్సీ సెల్ కార్యదర్శి కుమార్ జనసేన మండల ఉపాధ్యక్షుడు చందు, మైనారిటీ నాయకుడు మాబు భాష, దాము వెంకటేష్నాయుడు, నియోజకవర్గ లీగల్ సేల్ అధ్యక్షులు నరసింహనాయుడు, చంద్ర శేఖర్ నాయుడు,రమేష్ నాయుడు, శేఖర్ రాజు, పాల్గొన్నారు.

# అతడే భారత టీ20 జట్టు ఫ్యూచర్ కెప్టెన్

స్పోర్ట్స్

భారత క్రికెట్‌లో కెప్టెన్సీ విషయంలో పరిస్థితులు చాలా వేగంగా మారిపోయాయి. టీ20 ప్రపంచకప్ 2024కి ముందు వరకు.. టీమిండియా ఆల్ ఫార్మాట్ కెప్టెన్‌గా రోహిత్ శర్మ ఉన్నాడు. కానీ అతడు టీ20 ప్రపంచకప్ టైటిల్ గెలిచాక పొట్టి ఫార్మాట్‌కు గుడ్‌బై చెప్పడం, ఆ తర్వాత టెస్టుల నుంచి కూడా తప్పుకోవడంతో కొత్త కెప్టెన్ ఎంపిక అనివార్యమైంది. ఈ రెండు ఫార్మాట్‌ల నుంచి అతడు తప్పుకున్నాక కొత్త సారథిని ఎంపిక చేశారు. కానీ వన్డేల్లో మాత్రం అతడిని తప్పించి మరీ.. శుభ్‌మన్ గిల్‌ను కెప్టెన్ చేసింది బీసీసీఐ. ఆసియాకప్ 2025 కోసం భారత టీ20 జట్టు వైస్ కెప్టెన్‌గా ను గిల్ ఎంపికయ్యాడు. ఈ నేపథ్యంలో త్వరలోనే శుభ్‌మన్.. టీమిండియా ఆల్ ఫార్మాట్ కెప్టెన్ అవుతాడనే విశ్లేషణలు మొదలయ్యాయి. కానీ ఈ వాదనను టీమిండియా మాజీ ప్లేయర్ రాబిన్ ఉతప్ప విభేధించాడు. వన్డే, టెస్టులలో గిల్ కెప్టెన్ అయినప్పటికీ టీ20లలో మాత్రం అతడికి సారథ్య బాధ్యతలు ఇప్పట్లో అప్పగించే అవకాశం లేదని చెప్పుకొ చ్చాడు. అందుకు గల కారణాన్ని సైతం వివరించాడు.'టెస్ట్ క్రికెట్‌లో శుభ్‌మన్ గిల్ మంచి ఆటగాడని నేను అనుకుంటున్నా. వన్డేల్లోనూ అతడి గణాంకాలు బాగున్నాయి. కానీ కెప్టెన్ రేంజ్ ఆటగాడికి మరింత మెరుగైన గణాంకాలు ఉండాలి. భారత సెలక్టర్లు టీ20లకు కెప్టెన్‌గా మిడిల్ ఆర్డర్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్‌ను పరిశీలిస్తారని భావిస్తున్నా. ఎందుకంటే భారత టీ20 జట్టులో గిల్ ఇంకా తన స్థానాన్ని



సుస్థిరం చేసుకోలేదు. ఆసియాకప్ 2025లోనూ గిల్ సరైన ప్రదర్శన చేయలేదు. దీంతో అభిషేక్ శర్మతో ఓపెనింగ్ చేసేందుకు సంజు శాంసన్, యశస్వి జైశ్వాల్ మధ్య పోటీ నెలకొంది' అని రాబిన్ ఉతప్ప అభిప్రాయపడ్డాడు. 'గిల్ టీ20 కెప్టెన్ కావాలంటే.. ముందుకు మెరుగైన ఆటతీరుతో జట్టులో సుస్థిర స్థానం సంపాదించుకోవాలి. అందుకే అతడు ఇప్పట్లో అన్ని ఫార్మాట్‌లలో కెప్టెన్ అవుతాడని అనుకోవట్లేదు. భారత క్రికెట్‌లో రాత్రికి రాత్రే పరిస్థితులు మారిపోతాయని మనకు తెలుసు. వాస్తవంగా మాట్లాడుకోవాలంటే టీమిం డియాలో వైస్ కెప్టెన్సీకి ప్రాధాన్యత ఉండదు. ఎంతో మంది వైస్ కెప్టెన్‌లు కెప్టెన్‌లు కాకుండానే ఆటకు వీడ్కోలు పలికారు' అని రాబిన్ ఉతప్ప వ్యాఖ్యానించాడు.

# థండర్‌బోల్ట్స్ బోణీ

ప్రైమ్ వాలీబాల్ లీగ్ (పీవీఎల్) నాలుగో సీజన్ లో కోల్‌కత థండర్‌బోల్ట్స్ అదరగొట్టింది. మంగళవారం హైదరాబాద్‌లోని జిఎంసీ బాలయోగి ఇండోర్ స్టేడియంలో జరిగిన ఉత్కంఠభరిత మ్యాచ్‌లో కోల్‌కత థండర్‌బోల్ట్స్ 3-1 (12-15, 15-13, 15-6, 19-17)తో కొచ్చి బ్లూ స్పైకర్స్‌పై అద్భుత విజయం సాధించింది. సర్వ్, స్పైక్స్‌లో రెచ్చిపోయిన కోల్‌కత థండర్‌బోల్ట్స్ సీజన్లో బోణీ కొట్టింది. కోల్‌కత విజయంలో కీలక పాత్ర పోషించిన పంకజ్ శర్మ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు. కొచ్చి బ్లూ స్పైకర్స్ ఆటగాడు హేమంత్ పవర్‌ఫుల్ సర్వీసులతో మెరువగా ఆ జట్టు మ్యాచ్‌ను దూకుడుగా మొదలెట్టింది. ఇరు జట్ల డిఫెన్స్ పటిష్టంగా ఉండటంతో పాయింట్ల కోసం తీవ్రమైన పోటీ నెలకొంది. కొచ్చి సెట్టర్ బైరాన్ తెలివైన పాస్‌లతో కోల్‌కతను ఒత్తిడిలోకి నెట్టి తొలి సెట్‌లో సొంతం చేసుకునేలా చేశాడు. రెండో సెట్ నుంచి కోల్‌కత అసలు ఆట మొదలుపెట్టింది. కెప్టెన్ అశ్వల్ రారు, పంకజ్ శర్మ పదునైన స్పైక్‌లతో కొచ్చి కోర్టులో అలజడి సృష్టించారు. అభిషేక్ సూపర్ సర్వ్‌తో ఆకట్టుకున్నా అనవసర తప్పిదాలు కొచ్చి జట్టుకు ప్రతికూలంగా మారాయి. కొచి తప్పిదాలను



సొమ్ముచేసుకున్న కోల్‌కత రెండో సెట్‌ను ఖాతాలో వేసుకుంది. మూడో సెట్‌లో కోల్‌కత పూర్తి ఆధిపత్యం చెలాయించింది. మిడిల్ జోన్‌లో మాటిన్ అద్భుతంగా రాణించడంతో కొచ్చి తేలిపోయింది. ఈ సెట్‌ను కోల్‌కతా 15-6తో సునాయాసంగా కైవసం చేసుకుంది. నాలుగో సెట్ నువ్వానేనా అన్నట్టు సాగింది. కొచ్చి చివరి వరకు పోరాడినప్పటికీ, కీలక సమయంలో మాటిన్ అద్భుతమైన బ్లాక్‌తో కోల్‌కతాకు 19-17తో సెట్‌తో పాటు మ్యాచ్‌ను కూడా అందించాడు.

## అమెరికాలో 'క్లచ్ చెస్' రణరంగం



అమెరికాలో ప్రతిష్ఠాత్మక క్లచ్ చెస్ టోర్నమెంట్ ప్రారంభం కానుండడంతో చెస్ ప్రపంచం దృష్టి అటువైపు మళ్లింది. ఈ టోర్నీలో ప్రపంచ చెస్ చరిత్రలోనే అత్యంత ఉత్కంఠభరి తమైన కొన్ని పోరాటాలు జరగనున్నాయి. ముఖ్యంగా, చిరకాల ప్రత్యర్థులు, చెస్ దిగ్గజాలు అయిన భారత సూపర్‌స్టార్ విశ్వనాథన్ ఆనంద్ మరియు రష్యా గ్రేట్ గ్యారీ కాస్పరోవ్ మరోసారి తలపడనుండడం అభిమానుల్లో తీవ్ర ఆసక్తిని రేకెత్తిస్తోంది. వీరిద్దరి మధ్య ఇప్పటివరకు జరిగిన చారిత్రక పోరాటాల్లో కాస్పరోవ్‌కు మెరుగైన రికార్డు ఉండగా, ఈ కొత్త ఫార్మాట్‌లో ఆనంద్ విజయం సాధించి పాత రికార్డును తిరగరాస్తాడేమోనని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.ఈ టోర్నమెంట్‌లో అందరి దృష్టిని ఆకర్షిస్తున్న మరో ముఖ్య పోరు, ప్రస్తుత ప్రపంచ నంబర్ 1 మాగ్నస్ కార్ల్‌సన్ (నార్వే) మరియు భారతదేశ యువ సంచలనం డి. గుకేశ్ మధ్య జరగనుంది. గుకేశ్ ఇటీవల కాలంలో అత్యంత వేగంగా ఎదుగుతున్న ఆటగాడిగా గుర్తింపు పొందాడు. అయితే, గుకేశ్‌పై అన్ని ఫార్మాట్‌లలో కార్ల్‌సన్‌దే పైచేయిగా ఉంది. ఈ పోరులో గుకేశ్ తన సమకాలీన ఆధిపత్యాన్ని చెరిపేసి, ప్రపంచ నంబర్ 1కు షాక్ ఇస్తాడని భారత అభిమానులు ఆశిస్తున్నారు. యువ ఆటగాడి దూకుడు మరియు అనుభవజ్ఞుడైన కార్ల్‌సన్ వ్యూహం మధ్య జరిగే ఈ ఘర్షణ అత్యంత ఆకర్షణీయంగా ఉండబోతుంది. క్లచ్ చెస్ టోర్నమెంట్ అనేది అంతర్జాతీయ చెస్ క్యాలెండర్‌లో అత్యంత ముఖ్యమైన ఈవెంట్లలో ఒకటి. ఇది సాధారణంగా వేగవంతమైన రాపిడ్, బ్లిట్జ్ ఫార్మాట్‌లను కలిగి ఉంటుంది, ఇవి ఆటగాళ్లపై తీవ్రమైన ఒత్తిడిని కలిగిస్తాయి మరియు ఊహించని మలుపులకు అవకాశం ఇస్తాయి. ఈ కారణంగానే, సుదీర్ఘ క్లాసికల్ గేమ్స్‌లో ఆధిపత్యం వహించిన ఆటగాళ్లపై కూడా కొత్త ఆటగాళ్లు విజయం సాధించే అవకాశం ఉంటుంది. ఆనంద్, కాస్పరోవ్ వంటి లెజెండ్స్‌కు ఈ వేగవంతమైన ఫార్మాట్‌లో ఇప్పటికీ అద్భుతమైన ట్రాక్ రికార్డు ఉన్నప్పటికీ, కార్ల్‌సన్, గుకేశ్ వంటి యువ ఆటగాళ్ల మెరుపు వేగం, అపారమైన కంప్యూటర్ తయారీ వ్యూహాలతో కూడిన ఈ టోర్నీలో ఎవరు పైచేయి సాధిస్తారో చూడాలి. చెస్ చరిత్రలో అత్యంత ప్రభావవంతమైన ఆటగాళ్లలో కొందరిని ఒకే వేదికపైకి తీసుకువచ్చిన ఈ టోర్నీ, కేవలం క్రీడా పోటీ మాత్రమే కాదు, తరాల మధ్య పోరాటంగా కూడా పరిగణించబడుతుంది. ఒకవైపు తమ ఆధిపత్యాన్ని నిరూపించుకోవాలని చూస్తున్న దిగ్గజాలు, మరోవైపు పాత రికార్డులను చెరిపివేసి, చరిత్ర సృష్టించాలని చూస్తున్న యువ సంచలనాలు. ఈ క్లచ్ చెస్ టోర్నమెంట్ చెస్ అభిమానులకు మరపురాని అనుభూతిని అందిస్తుందనడంలో సందేహం లేదు. అంతిమంగా, ఈ టోర్నీలో విజేతగా నిలిచేదెవరో, కొత్త చరిత్రను లిఖించేదెవరో తెలియాలంటే మరికొన్ని రోజులు వేచి చూడక తప్పదు.

Edited Printed Published & Owned by Dama VijayAKumar. And Printed at Vijay Publishers and Printers, #1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh.
Published at Vijay Publications, 1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. EDITOR DAMA VIJAYAKUMAR, RNI. NO. APTEL/2023/86143